క్లుప్తంగా

వాహనాల తనిఖీ



తనిఖీలు చేస్తున్న ఎంవీఐ అధికారులు

హుజూరాబాద్: పట్టణ శివారులో ఎంవీఐ అధికారులు మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. అన్నిరకాల పత్రాలు లేకుండా వాహనాలు నడపొద్దని ఎంవీఐ సీరాజ్ ఉర్ రెహమాన్ అన్నారు. వాహనదారులు తప్పనిస రి గా రోడ్డు భద్రత నియామాలను పాటించా లన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప డం, వాహనాల్లో అధికలోడ్ తరలించొద్దని, ఆటోల్లో పరిమితి సంఖ్యలో ప్రయాణికులను తీసుకెళ్లాలన్నారు. అనంతరం హుజూరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ అర్పిత మాట్లాడుతూ..ఆ ర్టీసీ సంస్థ పరిరక్షణకు అందరూ భాగస్వా ములు కావాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆర్ఆర్‌రెడ్డి, సీఆర్‌సీ స్వామి, కానిస్టే బుళ్లు కత్తుల నాగరాజు శ్రీకాంత్ పాల్గొన్నారు.

'ఎల్‌ఐసీ' సేవాకేంద్రం సద్వినియోగం చేసుకోవాలి



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్

చిగురుమామిడి: ఎల్‌ఐసీ పాలసీదారుల సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కరీం నగర్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం చిగురుమామిడిలో కొత్తగా ఏర్పాటు చేసిన పాలసీదారుల సేవాకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. అందుబాటులోని హుస్నాబాద్ సిద్దిపేట జిల్లాలోకి వెళ్లిపోవడంతో పాలసీదారులు ఇబ్బందులకు గురవుతుంటే కరీంనగర్ రీజి యన్ పరిధిలోని చిగురుమామిడిలో పాలసీదా రుల సేవాకేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో బీఎం రవీందర్, కొమురవెల్లి, సాగర్‌రెడ్డి, బెజ్జంకి శ్రీనివాస్, లియాఫీ, అధ్య క్షుడు బాబురావ్, క్యాషియర్ సీహెచ్ లక్ష్మణ్ ఎల్‌ఐసీ ఏజెంట్లు, పాలసీదారులు ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.


ఇష్టంతో చదవాలి



స్టడీ మెటీరియల్ అందిస్తున్న భాస్కర్

సైదాపూర్: ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని టీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమాండ్ల భాస్కర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆకునూర్‌లో పదో తరగతి విద్యార్థులకు ఇంగ్లిష్ సబ్జెక్టు స్టడీ మెటీరియల్ హెచ్‌ఎంతో కలిసి ఉచితంగా అం దజేశారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్టును సంపూర్ణ అవగాహనతో చదవాలన్నారు. ప్రభుత్వ పాఠ శాలల్లో ఇంగ్లిష్ మీడియంలో విద్యాబోధన విద్యార్థులకు బంగారు భవిష్యత్‌ను ఇస్తుంద న్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అనురాధ, టీచర్లు రవీందర్‌రెడ్డి, రాజు, విజయ్‌కుమార్, రాజ్‌కుమార్, మాలతి, స్వర్ణలత ఉన్నారు.

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు



అవగాహన కల్పిస్తున్న అనంతపద్మనాభస్వామి

రామడుగు: మండలంలోని రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అజిత్‌రెడ్డి యూఎస్‌ఏ, రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో తొమ్మిది, పదో తరగతి విద్యార్థు లకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ అనం తపద్మనాభస్వామి మాట్లాడుతూ..విద్యార్థు లకు చదువు ప్రాముఖ్యత, స్టడీ స్కిల్స్, మెమోరీ టెక్నిక్స్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉత్తమ సామాజిక సేవా పుర స్కార్ అవార్డు గ్రహీత గజ్జెల అశోక్, కోట్రైనర్ బాశెట్టి శ్రావణి, గుర్రం రాజశేఖర్‌గౌడ్, చెలు ముల రమేష్, ప్రధానోపాధ్యాయులు మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీస్ కళాబృందం ప్రదర్శన

ఇల్లందకుంట: మండలంలోని భోగంపాడు గ్రామంలో కరీంనగర్ సీపీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు మంగళవారం సబ్‌ఇన్‌స్పెక్టర్ తోట తిరుపతి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం ప్రదర్శన నిర్వహించారు. గ్రామస్తులకు ఆట పా టల ద్వారా వివిధ అంశాలపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి మా ట్లాడుతూ.. గ్రామాల్లో చాలామంది మూఢ నమ్మకాలతో మోసపోతున్నారని, మంత్రాలు లేవని కళ్లకు కట్టినట్టు వివరించారు. అనంతరం సర్పంచ్ జిల్లెల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... యువత మ ద్యానికి బానిసవుతున్నారని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాబృందం

కార్యక్రమంలో ఏఎస్‌ఐ రవీందర్‌రెడ్డి, ఉపసర్పం చ్ నర్ర తిరుపతిరెడ్డి, కళాబృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రామడుగు పాఠశాలలో మాక్ పోలింగ్



రామడుగు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు సార్వత్రిక ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా విద్యా ర్థులు తరగతి లీడర్‌ను ఎన్నుకోవడానికి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమాన్ని సర్పం చ్ ప్రమీలజగన్‌మోహన్‌గౌడ్, ఎస్‌ఎంసీ చైర్మన్ నీలం అంజయ్య, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

ఎమ్మెల్యేను కలిసిన వెలిచాల గ్రామస్తులు



కృతజ్ఞతలు తెలుపుతున్న గ్రామస్తులు

రామడుగు: కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారి నుంచి వెలిచాల బైపాస్ రోడ్డులో బ్రిడ్జి నిర్మాణానికి రూ. 4.40 కోట్ల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం మండల నాయకులు, వెలిచాల గ్రామస్తులు బూరుగుపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. గోపాల్ రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, రైతు బంధు కమిటీ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

హుజూరాబాద్: మాతృభాషా పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని ఎంఈవో కేతిరి నర్సిం హారెడ్డి అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని పట్ట ణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 200 మం ది తెలుగు సాహితీమూర్తుల చిత్రపటాలతో భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఈవో మాట్లాడుతూ.. ఇంగ్లిష్ మోజులో పడి తెలుగు భాషను విద్యార్థులు విస్మరించొద్దని, మాతృభాషా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. క్యాక్రమంలో హెచ్‌ఎం అనురాధ, తెలుగు ఉపాధ్యా యుడు సంపత్, తదితరులు ఉన్నారు.

తెలుగు భాషాపై మక్కువ పెంచుకోవాలి...

ప్రతి విద్యార్థి తెలుగు భాషాపై మక్కువ పెంచుకో వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక అన్నారు. పట్టణంలోని శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మేకల నవీన్‌కుమార్ ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



సాహితీమూర్తుల చిత్రపటాలతో విద్యార్థుల ర్యాలీ

నిర్వహించారు. తెలుగు భాషా పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యార్థులు ఇంగ్లిష్ పరి జ్ఞానం సంపాదిస్తూ తెలుగు భాషా మరవద్దన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం రాధికను శాలు వాతో సత్కారించారు. కార్యక్రమంలో కరస్పాండెం ట్ మహిపాల్‌రెడ్డి, రమేష్, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివా స్‌రెడ్డి, తిరుపతి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జా



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక

తీయ మాతృభాషా దినోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గొడిశాల పరమేశ్ మాట్లాడుతూ... తెలుగుకు ప్రపంచంలోనే విశిష్ట గౌరవం ఉందని, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని కోరారు. విద్యార్థులు తెలుగు భాషా పరిరక్షణ కృషి చేయాలన్నారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ పీఎల్‌ఎన్ మూర్తి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి.దినకర్, అకడమిక్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పేదల కోసం సంక్షేమ పథకాలు

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

చిగురుమామిడి: మండలంలో ఇప్పటి వరకు 1,449 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజే శామని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కు మార్ తెలిపారు. మంగళవారం ఆయా గ్రామాల్లోని పలువురికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపె ట్టిందన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల హామీలను నెర వేర్చుతున్నారని తెలిపారు. చిగురుమామిడి సర్పం చ్ బెజ్జంకి లక్ష్మణ్ తల్లి ఇటీవల మృతి చెందగా పరా మర్శించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రైతువేదికలో జర్నలిస్టులతో మాట్లాడుతూ.. పొంబండ వద్ద ఉన్న మార్కెట్ స్థలంలో గద్దె నిర్మించినందున సంబంధిత శాఖాధికారుల నుంచి క్లియరెన్స్ రావాల్సి ఉందని త్వరలో సమస్య పరిష్కారమవుతుందన్నారు. దళిత జర్నలిస్టులకు దళితబంధు ఇస్తామని ప్రభుత్వం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

నిధులు మంజూరు చేయగానే ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం పీపీ కొత్త వినీత, జెడ్పీటీసీ గీకురు రవీందర్, తహసీ ల్దార్ ముబిన్‌అహ్మద్, ఎంపీడీఓ నర్సయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్రమణారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్య క్షుడు మల్లేశం, వైస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, రైతుబం ధు మండల కోఆర్డినేటర్ తిరుపతి, జిల్లా కమిటీ సభ్యుడు కొంరయ్య, టీఆర్‌ఎస్ మండలశాఖ అధ్య క్షుడు అంజయ్య, అధికారులు, సర్పంచులు, ఎం పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ పనులపై దృష్టి పెట్టాలి

హుజూరాబాద్‌రూరల్: గ్రామాల్లో పెండింగ్‌లో పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీపీ రాణి, ఎంపీడీవో విజయ లక్ష్మి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీ వో కార్యాలయంలో జీపీడీపీ నిధులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టాల్సిన పనుల వివరాలపై సమగ్ర ప్రణాళిక రూపొందిస్తే నిధుల కేటాయింపు జరుగు తుందని తెలిపారు. పనులు నాణ్యతా ప్రమాణాల ప్రకారం జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతిని ధులపై ఉందన్నారు. సమావేశంలో ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



జీపీడీపీ నిధుల సమావేశంలో ఎంపీపీ రాణి, ఎంపీడీవో విజయలక్ష్మి

సాంబయ్యపల్లిలో పారిశుధ్యంపై సమగ్ర సర్వే

చొప్పదండి: మండలంలోని సాం బయ్యపల్లిలో మంగళవారం పారిశుధ్యంపై సమగ్ర సర్వే నిర్వ హించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ చిలుక రవీందర్ అధ్యక్షతన నిర్వహిం చిన సమావేశంలో మాట్లాడారు. గ్రామంలో పారిశుధ్యంకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఇళ్లలో వ్యర్థాలను గుర్తించాలని, ప్రజల సమక్షంలో పరిష్కారం కనుగొనాలని సూచించారు. తడిపొడి చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై మాట్లాడారు. గ్రామపటం ద్వారా సమస్యలను గుర్తించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో స్వరూప, సర్పంచ్ కొత్తపల్లి రామక్రిష్ణ, ఎంపీవో రాజగోపాల్, ఏపీఎం నర్మద, ఏపీవో రాజు, రమేశ్, వేణుప్రసాద్, సురేందర్‌రెడ్డి, శ్రీధర్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.



గ్రామపటం పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నేటి నుంచి శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

మానకొండూర్: తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీకా లనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీఆం డాళ్, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మో త్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 44 ఏళ్లుగా ఆల య వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహి స్తున్నారు. బుధవారం నుంచి వేడుకలు వైభవంగా నిర్వహిం చేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏ ర్పాట్లు పూర్తిచే శారు. వారం రోజులు నిర్వహించే వే డుక లకు స్థానికులతోపాటు కరీంనగర్, చుట్టుపక్క ల మండలాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు.

స్వయంభూగా వెలసిన స్వామివారు

సుమారు యాభై ఏళ్ల(1973) క్రితం దిగువ మానేరు డ్యాం(ఎల్‌ఎమ్‌డీ) నిర్మాణ సమయంలో వేంకటే శ్వరస్వామివారు స్వయంభూగా వెలిశాడని స్థాని కులు చెబుతారు. డ్యాం నిర్మాణ సమయంలో అధి కారుల కోసం క్వార్టర్ల నిర్మాణ పనుల్లో భాగంగా చేపట్టిన తవ్వకాల్లో స్వామివారి ప్రతిమ బయటప డింది. అంతకుముందు స్థానిక భక్తుడికి స్వామి వారు కలలో కనిపించి తాను స్థానికంగా ఉంటానని చెప్పడం, అంతలోనే తవ్వకాల్లో స్వామివారి వి గ్రహం బయటపడింది. దీంతో భక్తుడు తన కల నిజమైందని భావించాడు. వెంటనే స్థానికులు, అధి కారులకు స్వామివారి మహత్యం వివరించాడు. భక్తుడి ఆధ్వర్యంలోనే స్వామివారికి చిన్న షెడ్డు నిర్మించి నిత్యం పూజలు చేశారు. ఆ తర్వాత స్థానిక భక్తులు స్వామివారి మహత్యం తెలుసుకుని ఆలయ



ముస్తాబైన ఆలయం

నిర్మాణానికి ముందుకురావడంతో 1979లో ఆలయ నిర్మాణం పూర్తయింది.

విగ్రహ ప్రతిష్ఠాపన

ఆండాళ్, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి విగ్రహాలను 1979లో పెద్దజీయర్ స్వామి స్వయం గా ప్రతిష్ఠించారు. ఇక్కడ స్వామివారిని దర్శిం చుకుంటే తిరుమలలో దర్శనం చేసుకున్నట్టే. అం దుకే ఏటా భక్తులు తరలివస్తుంటారు. భక్తులపై స్వామివారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుంది. ప్రతి సంవత్సరం పండుగలు, ధనుర్మాసంలో ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ఫాల్గుణ మాసంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయి తీగా వస్తోంది. మానేరు తీరంలో సువిశాల విస్తీర్ణం లో కొండపై కొలువైన స్వామివారి ఆలయంలో జ రిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీగా తరలి వస్తారని నిర్వాహకుల అంచనా.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో పందులను తరలించాలని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యకు వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... పట్టణం, వార్డుల్లో పందులతో దుర్గంధం వెలువడుతుం దని, పరిసరాలు అపరిశుభ్రంగా మారుతు న్నాయని తరలింపునకు చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు.

నట్టల నివారణ టీకాల పంపిణీ

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగా పూర్, మందాడిపల్లి, కొత్తపల్లి, బోర్నపల్లి, హుజూరాబాద్‌లో రెండో విడత నట్టల నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రారంభించామని పశువైద్యాధికారులు డాక్టర్ పి. రవీందర్‌రెడ్డి, డాక్టర్ ఎల్. వీరేశం తెలిపారు. 23న కందుగుల, ధర్మారాజుపల్లి, కనుకులగిద్దె, 24న దమ్మక్కపేట, ఇప్పలనర్సింగాపూర్, చిన్న పాపయ్యపల్లి, పెద్దపాపయ్యపల్లి, కాట్రపల్లి, 25న రాంపూర్, రంగాపూర్, జూపాక, బొత్తలప ల్లి, 27న రాజపల్లి, శాలపల్లి, చెల్పూర్, 28న సిర్సపల్లి, వెంకట్రావ్‌పల్లె, పోతిరెడ్డిపేట గ్రామాల్లో పంపిణీ ఉంటుందని తెలిపారు.

ఫొటో, వీడియోగ్రాఫర్స్ శంకరపట్నం మండల కమిటీ



ఎన్నికైన మండల కమిటీ

శంకరపట్నం: ఫొటో, వీడియోగ్రాఫర్స్ శంకరప ట్నం మండల కమిటీని మంగళవారం కేశవప ట్నంలో ఎన్నుకున్నామని జిల్లా అధ్యక్షుడు రవి తెలిపారు. అధ్యక్షుడిగా సంపత్, ప్రధాన కార్య దర్శిగా కుమార్, కోశాధికారిగా శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా రాములు ఎన్నికయ్యారని పేర్కొన్నారు. ఉపాధ్యక్షులుగా మనోచారి, రమేశ్, సహాయకార్యదర్శిగా రాజేశం, ప్రచార కార్యదర్శులుగా అజీమ్, మహేశ్, సభ్యులుగా కుమార్, శ్రీనివాస్, సలహాదారులుగా స్వామి, కుమార్‌ను నియమించామని వివరించారు.

ఆర్థిక సాయం

వీణవంక: మండల కేంద్రానికి చెందిన కొం రయ్య ఇటీవల మృతి చెందారు. ఆయన కు టుంబాన్ని సర్పంచ్ నీల కుమారస్వామి మంగ ళవారం పరామర్శించి మూడువేల ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్‌గా ఎన్నికైన నుంచి మృతుల కుటుంబాలకు సాయం చేస్తు న్నాడు. వెంట రాములు, సంపత్, మహేశ్, రాజు, శ్రీనివాస్, నారాయణ, సంపత్, సురేశ్, నీల పున్నంచందర్ ఉన్నారు.

'కంటివెలుగు' సద్వినియోగం చేసుకోవాలి



గంగాధర: శిబిరాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీరాజం



చిగురుమామిడి: రేకొండలో...

గంగాధర: మండలంలోని కాచిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ లక్ష్మీ రాజం ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా అమలుచేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అం దరూ సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. పీహెచ్‌సీ వైద్య సిబ్బంది కంటి పరీక్షలు చేసి అవస మైనవారికి కళ్లద్దాలు, మందులు పంపిణీ చేశారు.

చొప్పదండిలో..

చొప్పదండి: పట్టణంలోని ఏడోవార్డులో మంగళ వారం కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ ప్రారంభించారు. స్థానిక రెడ్డి సంక్షేమ సంఘ భవనంలో వార్డు ప్రజలకు పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. మారుతున్న జీవన శైలిలో కంటి పరీక్షలు తప్పనిసర ని, అవసరమైనవారు ప్రభుత్వం మంజూరు చేసే కళ్లద్దాలను తప్పనిసరిగా సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ టీసీ గుర్రం మంగ, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

రేకొండలో...

చిగురుమామిడి: ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకో వాలని మండలంలోని రేకొండ సర్పంచ్ పిట్టల రజి తశ్రీనివాస్ కోరారు. గ్రామంలో కంటివెలుగు శిబి రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం శిబిరం నిర్వ హిస్తూ కంటి పరీక్షలతోపాటు కళ్లద్దాలు ఇవ్వడం సం తోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో మెడి కల్ ఆఫీసర్లు ధర్మానాయక్, ప్రత్యూష, ఆప్తాలమిస్టు శ్రీనివాస్, ఉపసర్పంచ్ మహిపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు అంజయ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ తిరుపతి, మండల ప్రచార కార్యదర్శి రాంబాబు, ఏఎన్‌ఎం శైలజ, సూపర్‌వై జర్ హాజీబాబా, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌కు చర్మకారుల సంఘం వినతి

జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధిలో లెదర్ పార్క్‌కు కేటాయించిన 26 ఎకరాల భూ మి ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేప ట్టాలని జమ్మికుంట చర్మకారుల సంఘం(మలుపు) ఆధ్వ ర్యంలో మంగళవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపా ధ్యాక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌లో ఆయ నను కలిసి లెదర్ పార్క్ చుట్టూ ప్రహరీ నిర్మించా లని, లీడ్ క్యాప్‌ను పునఃప్రారంభించాలని విన్నవిం చారు. వినోద్‌కుమార్ సానుకూలంగా స్పందించి లీడ్ క్యాప్ ఎండీ శ్రీనివాస్‌నాయక్‌తో మాట్లాడారు. కబ్జాకు గురికాకుండా ప్రహరీ నిర్మించాలని, పూర్తి స్థాయి పనులకు నిధులు కేటాయించి పునఃప్రారం భిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యునైటెడ్ ఫ్రంట్ ఫౌండర్, నేషనల్ ఎస్సీ, ఎస్టీ ఇంటలెక్చువల్



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఫోరం అధ్యక్షుడు డాక్టర్ అరెపల్లి రాజేందర్, మలుపు జిల్లా అధ్యక్షుడు మొలుగు రాజు, యునై టెడ్ ఫ్రంట్ నాయకులు బండ శ్రీనివాస్, అధ్యక్షుడు రామంచ రాజారాం, మోతె స్వామి, ఇమ్మడి రాజు, కొండయ్య, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపన్ను వసూల్‌కు స్పెషల్ డ్రైవ్

తిమ్మాపూర్: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అల్గునూర్‌లో ఇంటి పన్ను వసూల్‌కు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని కార్పొరేటర్ సల్ల శారద తెలిపారు. పన్నులు చెల్లించి అభివృద్ధికి సహ కరించాలని కోరారు. బుధవారం చేపల కాలనీ వద్ద ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని, బిల్ కలె క్టర్లు అందుబాటులో ఉంటారని, పన్ను బకాయిదా రులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తుమ్మచెట్ల నరికివేతపై ఫిర్యాదు

చొప్పదండి: మండలంలోని గుమ్లాపూర్ శివారులో రెండెకరాల ప్రభుత్వ భూమిలో విస్తరించిన తుమ్మ చెట్లను సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు అమ్ము కున్నారని ఆరోపిస్తూ మంగళవారం గ్రామస్తులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఎలాంటి అను మతి లేకుండా అమ్ముకున్నారని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలోని మాదిగకుంట శివారులో రెండు లక్షలు విలువచేసే తుమ్మచెట్లను నరికి ట్రాక్టర్లలో తరలిస్తుండగా పట్టు కున్నామని తెలిపారు. రెవెన్యూ అధికారులు స్పం దించడం లేదని విన్నవించారు.



రామడుగులో పూజలు చేస్తున్న నాయకులు



గంగాధర మండలంలో..

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రామడుగు: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టుకు సీఎం కేసీఆర్ రూ. వందకోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని వివిధ గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత, సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గంగాధర: మండలంలోని ఆయా గ్రామాల్లోని హనుమాన్ దేవాలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మిగులు భూమిపై విచారణ చేపట్టాలి

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామ పరిధి సర్వే నంబర్ 417లోని రెండెకరాల 34 గుంటల మిగులు భూమిని రెవెన్యూ అధికారులు మోఖాపై విచారణ చేపట్టాలని ఎంపీ టీసీ వంచ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ దొబ్బల మధు, నాయకులు ఎల్లేష్‌కుమార్, కనకయ్య, నాంపెల్లి, రాజలింగం , కనకయ్య కోరారు. ఈసందర్భంగా గ్రామంలో మాట్లాడు తూ.. విచారణ చేయాలని నెల రోజుల క్రితం పాలకవర్గం తీర్మానం చేసి కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌లకు వినతిప త్రాలు అందజేసినప్పటికీ ఫలితంలేదని ఇప్పటికైనా అధి కారులు స్పందించాలని కోరారు.

బొంతుపల్లిలో...

వీణవంక: మండలంలోని బొంతుపల్లి గ్రామ పంచాయతీలో



మాట్లాడుతున్న ఎంపీటీసీ మహేందర్‌రెడ్డి

డీఎల్పీవో లత విచారణ చేపట్టారు. జీపీ నిధులు అవకతవక లపై గ్రామానికి చెందిన చదువు జితేందర్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు పంచాయతీ పాలకవర్గం సమక్షంలో విచారణ నిర్వహించారు. పూర్తి నివే దికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్టు తెలిసింది.